నవభూమి
హైదరాబాద్
23 జులై,2025 బుధవారం|పేజీలు:9
www.epaper.navabhoomi.in




# పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు

- తొలి దశలో జీహెచ్ఎంసీ పరిధిలో అమలు
- పేదలు నివసిస్తున్న చోటే జీ౦3 పద్ధతిలో నిర్మాణం
- 4 జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష
- అవసరమైన స్థలాలను గుర్తించాలని ఆదేశం
- గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పథకం తొలిదశ కొలిక్కి

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ కింద ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొలిక్కి రావడంతో తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన కార్యాచరణపై మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించామన్నారు. పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటే జీ౦3 విధానంలో ఇళ్లను నిర్మించి ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేటు వ్యక్తులకు చెంది.. పేదల ఆధీనంలో ఉన్న స్థలాలు, కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రతి జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు. పట్టణాల్లోని అసెంబ్లీ స్థానాల పరిధిలో ఉన్న జనాభాను దృష్టిలో ఉంచుకుని అదనంగా ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

జీహెచ్ఎంసీ పరిధిలోని 166 మురికివాడల్లో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని వెల్లడించారు. హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజిగిరిలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడల్లో సర్వే నిర్వహించి.. పేదలు 25,501 కచ్చా ఇళ్లలో



ఉంటున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది? జీ౦3 విధానంలో ఎన్ని ఇళ్లను నిర్మించవచ్చు? అనే అంశాలపై ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. అలాగే ఈ 4 జిల్లాల్లో పరిధిలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి హైదరాబాద్ పరిధిలో ఉంటున్నవారెవరూ వెళ్లడం లేదని, ఫలితంగా 30 వేల ఇళ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇల్లు దక్కినా, అక్కడికి వెళ్లని వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తిచేయాలని, అన్ని మౌలిక వసతులూ కల్పించి, మిగిలిపోయిన ఇళ్ల కేటాయింపులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం హౌసింగ్ కాలనీల తనిఖీ కోసం రూపొందించిన యాప్‌ను మంత్రి పొంగులేటి ఆవిష్కరించారు.



# సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

- సందర్శించిన జాయింట్ సీపీ గజరావు భూపాల్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 22:** సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీ ఎస్సీ), గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ప్రిస్టైన్ ఐ విజన్ ఫౌండేషన్ సంయుక్తంగా సైబరాబాద్ హెడ్‌క్వార్టర్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పోలీస్ సిబ్బందిలో ముందస్తు వైద్య పరీక్షల ద్వారా ఆరోగ్య పరిరక్షణను ప్రోత్సహించడమే ఈ శిబిరం ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ నాలుగు రోజుల వైద్య శిబిరం 22 నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేకంగా సైబరాబాద్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన 685 మంది సిబ్బంది కోసం నిర్వహించనున్నారు. ఉదయం 7:00 గంటల నుంచి 9:00 గంటల మధ్య రక్త నమూనాలను సేకరించి 10:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, బిఎంఐ, బీపీ, రక్త పరీక్షలు, డయాబెటిస్, ఎఫ్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ టెస్ట్‌లు, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలు చేస్తారు. కంటికి సంబంధించిన పరీక్షలు, సీఏడీ స్క్రీనింగ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వారికి మందులు రాస్తారు. అత్యవసర పరిస్థితుల్లో



సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. ఈ సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డా.గజరావు భూపాల్ శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ అదనపు డీసీపీ షామీర్, సీఎస్డబ్ల్యు అదనపు డీసీపీ హనుమంత రావు, ఎస్సీఎస్సీ సీఈఓ నావేద్ ఆలమ్ ఖాన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ సీఈఓ, ఎస్సీఎస్సీ హెల్త్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ డా.చిన్నబాబు, ఎస్సీఎస్సీ హెల్త్ మేనేజర్ ప్రవీణ్ ఉమ్మడి, ప్రిస్టిన్ ఐ విజన్ ఫౌండేషన్ చైర్మన్ డా.జగదీష్ రెడ్డి నేతృత్వంలో వైద్య బృందాలు పాల్గొన్నారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు ప్రశాంత్ బాబు, వీరలింగం, సైబరాబాద్ కమీషనరేట్ వైద్యులు డా.సుకుమార్, డా.సరిత, ఇతరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి మాటతీస్తే తాట తీస్తా

8

# ఉద్భవ్ పాఠశాల నూతన క్యాంపస్ ప్రారంభం

- విద్య ద్వారా జీవితాలను మార్చే దిశగా మరో అడుగు
- ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం
- హాజరుకానున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్‌లు



# 26న మంద కృష్ణ మాదిగకు ఘనంగా అలయ్ బలయ్ సన్మానం

## కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై కావాలని మాధవరం కాంతారావు పిలుపు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 21:** దళిత, బలహీన, పీడిత వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడుతున్న ప్రముఖ మైదాన పోరాట నాయకుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగకు ఘనంగా సన్మానం చేయనున్నట్లు కూకట్ పల్లి నియోజక వర్గ బీజేపీ ఇంచార్జీ మాధవరం కాంతారావు, మిత్ర మండలి ప్రకటించింది. వర్గీకరణ కోసం ఆయన చేసిన అలుపెరగని కృషిని గుర్తించి ఈ సన్మానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జూలై 26, 2025 (శనివారం) ఉదయం 10:00 గంటలకు ఓల్డ్ బోయిన్‌పల్లి లోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఈ కార్యక్రమం జరగనుందన్నారు. ఈ సన్మాన సభకు కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రివర్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ప్రముఖ అతిథిగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై మంద కృష్ణ మాదిగకు మద్దతు తెలపాలని నిర్వాహకులు కోరారు.

# బేగంపేట నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల వేడుకలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** బేగంపేట పరిధిలోని మాతాజీ నగర్‌లో ఉన్న నల్లపోచమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకురాలు రాధ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్న సమారాధన కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విశాల్ సుధాం, అరుణ్, పర్వేజ్, శివ చౌదరి, మధురి రాము, వాసు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు

## ■ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 22:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ లో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారంలో కంది జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో రాచమళ్ల ఓంప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నానని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వాడవాడలా బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని చెప్పారు. బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.









# పోలీసుల చొరవతో...
# 2 గంటల్లో అదృశ్యమైన ఏడాది బాలుడి ఆచూకీ లభ్యం

## ■ పోలీసు సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమైన ఏడాది వయసు బాలుడిని పోలీసులు కేవలం రెండు గంటల వ్యవధిలోనే గుర్తించి, సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలానగర్ పోలీసుల సత్వర స్పందన, అంకితభావం ఈ కేసులో కీలకంగా మారడంతో ప్రశంసలు అందుకున్నాయి. వివరాల్లోకెళ్తే చారబండ రాజు కాలనీ, ఇంటి నంబర్ 6 6 48 బై 43లో నివసించే వేణుగోపాల్, సోనియా దంపతుల కుమారుడు తలూష్ (1) మంగళవారం అదృశ్యమయ్యాడు. బాలుడు కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగానే, బాలానగర్ పోలీసులు తక్షణమే అప్రమత్తమయ్యారు. ఎస్‌హెచ్‌ఓ నరసింహారాజు ఆదేశాల మేరకు క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ యాదప్ప, పెట్రోల్ కార్ 1 సిబ్బంది పీసీ నర్సింహ, డ్రైవర్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిలతో కూడిన బృందం రంగంలోకి దిగింది. పోలీసులు వేగంగా గాలింపు చర్యలు చేపట్టి, 2 గంటల స్వల్ప వ్యవధిలోనే బాలుడి ఆచూకీని కనుగొన్నారు. తలూష్‌ను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. తమ కుమారుడిని తక్కువ సమయంలోనే గుర్తించి అప్పగించిన పోలీసు సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనలో పోలీసుల సమయస్ఫూర్తి, సమర్థత ప్రశంసలు అందుకుంటున్నాయి.



# 26 న మంద కృష్ణ మాదిగకు సన్మానం

## ■ తెల్ల హరికృష్ణ, పుట్ట శివశంకర్ లకు ఆహ్వానం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు, బలహీన, పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఓల్డ్ బోయినపల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో జూలై 26న జరుగనున్న అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, కూకట్‌పల్లి బీజేపీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు పుట్ట శివశంకర్, బీసీ సంఘ నాయకులు వెంకట నరసింహారావు, నాగ మల్లేశ్వరరావు, టైలర్ మల్లేష్, కె. రాఘవేంద్ర చారి తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ...రాజకీయాలకు కుల, మతాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ సోదర, సోదరీమణులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## కెపిహెచ్బి కాలనీలో స్వల్ప అగ్నిప్రమాదం

### ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు.. బైకు దగ్ధం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ మూడవ ఫేజ్‌లో మంగళవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకుని ఉన్న చెత్త కుప్పకు మంటలు అంటుకోవడంతో, అక్కడే పార్క్ చేసిన ఓ ద్విచక్రవాహనం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణహాని జరగలేదు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడంతో సుమారు గంట పాటు కేపీహెచ్‌బీ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించే చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. కాలనీవాసులు ఈ ప్రమాదంపై ఆవేదన వ్యక్తం చేస్తూ, చెత్త కుప్పల తొలగింపుతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దాశరథి జయంతి సందర్భంగా మహాకవికి నివాళులు అర్పించిన ఎర్రబెల్లి సతీష్ రావు

### నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంతో గళమెత్తిన మహాకవికి శ్రద్ధాంజలి



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** తెలంగాణ కు గౌరవంగా నిలిచిన నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య జయంతిని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రత్యేకంగా దాశరథి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ.సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమం, సాహిత్యం, ప్రజల జీవన విధానానికి దాశరథి రచనలు ప్రేరణగా నిలిచాయన్నారు. తెలుగు సాహిత్యంలో ఆయనకు ఉన్న స్థానం విశిష్టమైనదన్నారు. తెలంగాణ మట్టిని మన్నించే కవి, పోరాట యోధుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమై ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## కేటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే వివేక్

**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** బిఆర్ఎస్పార్టీకార్యనిర్వహక అధ్యక్షులు మాజీ ఐటీ శాఖ మాజీకేటిఆర్ నీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్



# ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- తులేకలాన్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం





**ఇబ్రహీంపట్నం, జులై 22 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రూ. 40 లక్షల సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు, అంగన్వాడి కేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలో ప్రజా పాలన ఆరంభమైన నాటి నుండి గతంలో ఎన్నడూ లేనంతగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం తమ కర్తవ్యమని గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఆపడం లేదని చెప్పారు. అభివృద్ధిలో భాగంగా రూ. కోటి యాభై లక్షలను గ్రామానికి మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, అమృత సాగర్, తులేకలాన్ కాంగ్రెస్ నాయకులు శశాంక్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పాండు, అంజయ్య, కృష్ణ, మహేందర్, జంగయ్య, శివ, చింటూ రెడ్డి, శివ, సురవయ్య, రాజు, శంకర్, పాండు, తేజ, కిరణ్, విజయ్, రామ్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- యాచారం మండలంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం
- కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ
- ప్రతి ఒక్కరు బాధ్యతలు మొక్కలు నాటాలి

**ఇబ్రహీంపట్నం, జులై 22 (నవభూమి ప్రతినిధి):** పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పునరుద్ఘాటించారు. యాచారం మండల పరిధిలోని గున్ గల్, చింతుల్ల, చౌదరపల్లి, మొండిగౌరెల్లి గ్రామాల్లో రూ. 94 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు ప్రారంభించారు. గున్ గల్ రిజర్వ్ ఫారెస్ట్ అధికారులతో కలసి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం మండల కార్యాలయ కేంద్రంలో 49 మంది లబ్ధిదారులకు రూ. 49 లక్షల కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి గృహజ్యోతి, రైతు భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మాలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మొక్కలు ఉపయోగకరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి ఎమ్మార్వో అయ్యప్ప, డి ఈ వేణుమాధవ్ రావు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ గజ్జి రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ డైరెక్టర్ మస్కు నరసింహా, గులాం అక్బర్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, గిరమోని రవీందర్, అరవింద్ నాయక్, కొనింటి ఈశ్వర్, గౌర శ్రీశైలం, బుగ్గరాములు, కొమ్ము సురేష్, నాయిని నర్సిరెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, గుర్రం రాజేందర్ రెడ్డి, ఎడెల్లి యాదయ్య, గుర్రం రఘు మారెడ్డి, సంగెం రవి, ఎడెల్లి యాదమ్మ, మాజీ వార్డు సభ్యులు మొగిలి అంజమ్మ, వరికుప్పల సుధాకర్, మోటే శ్రీశైలం, నర్ర శ్రీశైలం, ఎంపీఓ శ్రీలత, పంచాయతీరాజ్ ఏఈ సూర్య వంశీ, వ్యవసాయ అధికారి రఘునాథ్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ కన్న నాయక్, సెక్షన్ ఆఫీసర్ నరసింహా, చంద్రశేఖర్, బీట్ ఆఫీసర్ జంగారావు, మహేందర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# ఎల్లమ్మతల్లి పలారం బండి ఊరేగింపు

### అమ్మవారి ఆశీస్సులు పొందిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** 124వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో స్థానిక యువకులు ప్రశాంత్, వరుణ్, సురేందర్, సాయి ఆధ్వర్యంలో ఎల్లమ్మతల్లి పలారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. పల్లకీని అలంకరించిన విధానం, యువత ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ, సాంప్రదాయాలను కొనసాగిస్తూ యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం హర్షణీయమని ప్రశంసించారు. ఈ ఉత్సవంలో రాజు, వెంకటేష్, నరసింహ, నాగరాజు, ఖాజా, సాయి, అరవింద్, మున్నీర్ పాల్గొన్నారు

# బాలానగర్‌లో చేపల వ్యాపారి మృతి

### కేసు నమోదు చేసిన పోలీసులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** బాలానగర్ గౌతమ్ నగర్‌లో నివాసముంటున్న ఓ చేపల వ్యాపారి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్‌కు చెందిన పర్ని కృష్ణబాబు (34) కు 2004లో స్వప్నతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. పెళ్లైన తర్వాత బాలానగర్‌లో నివాసముంటున్న కృష్ణబాబు దంపతులు, జీతం సరిపోవడం లేదనే కారణంతో తరచూ గొడవ పడేవారు. ఈ క్రమంలో 2015లో స్వప్న పిల్లలతో కలిసి కరీంనగర్‌లోని తమ స్వగ్రామానికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి కృష్ణబాబు ఒక్కడే గౌతమ్ నగర్‌లో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. నెల రోజుల క్రితం కృష్ణబాబు అనారోగ్యానికి గురికావడంతో బస్తీ వాసులు అతన్ని గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం స్వప్నకు తెలియజేయగా, ఆమె ఆసుపత్రికి వచ్చి కృష్ణబాబును తమ ఊరికి తిరిగి వెళ్ళిపోదామని కోరింది. అయితే అతను నిరాకరించడంతో స్వప్న తిరిగి వెళ్లిపోయింది. ఈ ఈ క్రమంలో మంగళవారం (జూలై 22, 2025) ఉదయం 8 గంటల సమయంలో కృష్ణబాబు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ్ ప్రసాద్

**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప జెఎస్ఆర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తోట్టెలు ఊరేగింపులో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుతెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక అయినటువంటి బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గృహకల్ప జెఎస్ఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన తోట్టెలు ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, మేకల మధుసూదన్, యువ నాయకులు, యువకులు, కాలనీవాసులు, మహిళా మూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్భవ్ పాఠశాల నూతన క్యాంపస్ ప్రారంభం

(1వ పేజీ తరువాయి) ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ ఛారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన విద్యా కార్యక్రమం ఉద్భవ్ పాఠశాల బాలానగర్, బేగంపేట ఫతేనగర్‌లో నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఐఏఎస్ ముఖ్య అతిథిగా, తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్, ఐపీఎస్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు.

**ఆశ, అవకాశాలకు ప్రతీకగా నూతన క్యాంపస్**

ఫతేనగర్‌లోని ఈ నూతన క్యాంపస్, రసూల్‌పురా, ఫతేనగర్ వంటి మురికివాడల నుండి వచ్చే పిల్లలకు ఆశ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అనేది ఇప్పటివరకు ఒక కలగానే మిగిలిపోయింది. దశాబ్ద కాలంగా, ఉద్భవ్ పాఠశాలలు విద్యా అంతరాన్ని తగ్గించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయి. అణగారిన వర్గాల పిల్లలకు ఉన్నత విద్యాసంస్థల్లోని విద్యార్థులకు లభించే అకడమిక్ ఎక్సలెన్స్, విలువల ఆధారిత విద్య, డిజిటల్ వనరులను అందిస్తున్నాయి.

ఒక చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన ఉద్భవ్, నేడు పట్టణ విద్యలో సామాజిక ప్రభావానికి ఒక నమూనాగా నిలిచింది. విద్యాపరమైన పట్టుదల, జీవన నైపుణ్యాలు, సమగ్ర అభివృద్ధిపై లోతైన దృష్టి సారించి, ఉద్భవ్ వందలాది మంది తొలితరం అభ్యాసకుల జీవితాలను మార్చివేసింది. వారిలో చాలా మంది ఇప్పుడు ఉన్నత విద్యను, కెరీర్‌లను, నాయకత్వ పాత్రలను ధైర్యంగా కొనసాగిస్తున్నారు.

**పేదరిక నిర్మూలనకు కృషి**




ఫతేనగర్ క్యాంపస్ ప్రారంభం, సంస్థ లక్ష్యంలో ఒక ముఖ్యమైన ముందడుగు. విద్య ద్వారా మార్పును పేరేపించడానికి, పేదరిక చక్రాన్ని ఛేదించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అభ్యసన వాతావరణాలు, అవకాశాలను కల్పించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం వెనుక ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఉంది. అణగారిన వర్గాలకు విద్యారంగంలో స్థిరమైన, విస్తరించదగిన, ఉన్నత ప్రభావ జోక్యాలను సృష్టించడమే వారి దార్శనికత. నిజమైన మార్పు అత్యంత బలహీన వర్గాలకు సాధికారత కల్పించడం ద్వారానే ప్రారంభమవుతుందని విశ్వసించి, విద్యాపరమైన ఆవిష్కరణలను, అభిరుచి, లక్ష్యంతో ముందుకు నడిపిస్తోంది. ఈ నూతన పాఠశాల భవనం కేవలం ఇటుకలు, సున్నంతో నిర్మించిన నిర్మాణం మాత్రమే కాదు, అది సాధ్యత, గౌరవం, నెరవేరిన కలలకు ఒక స్మారక చిహ్నంగా నిలుస్తుంది. ఈ మైలురాయిని జరుపుకోవడానికి, అందరికీ విద్య అనే మన సమిష్టి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి సమాజం, వాటాదారులు, మీడియా, శ్రేయోభిలాషులు సహకరించాలని ఆహ్వానిస్తూ ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం విజ్ఞప్తి చేసింది.

# డ్రైనేజ్ సమస్యలపై గాదె శివ చౌదరి స్పందన

### ■ కేపీహెచ్‌బీ కాలనీలో సమస్యాత్మక ప్రాంతం పరిశీలన





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో పలు రోడ్లలో డ్రైనేజ్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివచౌదరి సోమవారం ప్రాంతాన్ని పరిశీలించారు. మురుగు నీరు రోడ్లపైకి రావడం, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు వివరించారు. ఇది ఇప్పటి సమస్య కాదని, గత కొంతకాలంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన పరిష్కారం లభించలేదని ఆరోపించారు. ఈ విషయాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లి, వాటర్ వర్క్స్ అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని, సమస్య త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని గాదె శివచౌదరి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గాదె శివచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 114వ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాబ్జీ కుమార్, రమణ, హరిప్రసాద్ నాయుడు, వరుణ్, కృష్ణయ్య, రాము పాల్గొన్నారు

# తెలంగాణ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 22:** తెలంగాణ రాష్ట్రంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా పూర్తియ్యాయి. సెంట్రల్ జాయింట్ సెక్రటరీ అతుల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలను నిర్వాహకులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు. సంస్థ ప్రారంభకుడైన మహామన మదన్‌మోహన్ మాల్వియా 1928లో పేద, వెనుకబడిన విద్యార్థులకు స్కౌటింగ్ అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో ఈ సంఘాన్ని స్థాపించారు. ప్రస్తుతం ఇది కేంద్ర ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొందిన సంస్థగా కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో బద్రీనాథ్ రీజనల్ ఆర్గనైజింగ్ కమిషనర్‌గా నియమితులయ్యారు. తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో స్కౌటింగ్ కార్యకలాపాల సమన్వయ బాధ్యతలు ఆయనకు అప్పగించారు. తన అనుభవంతో ఈ ఉద్యమానికి కొత్త దిశలో ఊపందిస్తారని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా డాక్టర్ ప్రవీణ్‌ను స్టేట్ చీఫ్ కమిషనర్‌గా, డాక్టర్ సురేష్‌ను స్టేట్ సెక్రటరీగా నియమించారు. సంస్థ పరిపాలన బలోపేతానికి వీరి అనుభవం ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. కేంద్ర స్థాయి ప్రతినిధిగా మహేందర్ నాయక్‌ను నోడల్ అధికారిగా నియమించారు. ఆయన సమర్థత, గత అనుభవం, సేవా మూర్తిగా విశ్వాసంతో ఈ పదవికి ఆయనను ఎంపిక చేశారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాల సమన్వయం, కేంద్ర, ప్రాంతీయ విభాగాల మధ్య సమగ్ర సమాచార వ్యవస్థను బలోపేతం చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

## ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన




**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** 100 డేస్ తెలంగాణ రైజింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు నం.14లో చిల్డ్రన్స్ పార్క్‌లో చెట్లను నాటే కార్యక్రమం చేపట్టబడింది., వార్డు నం 1 లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలు విధ షాపుల వద్ద నిర్వహించబడింది. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడిన షాపులకు జరిమానాలు విధించడం ద్వారా, ఈ నిబంధనల కఠినతను స్పష్టంగా తెలియజేశారు. విధంగా, నివాసితులు తడి పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనానికి అప్పగించే విధంగా అవగాహన కల్పించేందుకు డోర్టుడోం అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ సిబ్బంది, సభ్యులు, నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్‌కి చెందిన పౌరులు పాల్గొన్నారు

## మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

### మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి, ఆరోగ్యం పరీక్షలు




**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** దుందిగల్ మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ,మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో కంటి ఆరోగ్య పరీక్షల ఉచిత హెల్త్ క్యాంప్, స్వయం సహాయక సంఘాల వారు తయారుచేసిన ఎస్ హెజి ప్రోడక్ట్స్ మెప్మావిభాగంవారునిర్వహించినారు, ఇందులో భాగంగా మల్లారెడ్డి హాస్పిటల్ వారు స్వయం సహాయక మహిళా గ్రూపు సభ్యులకు మున్సిపల్ సిబ్బందికి, కంటి పరీక్షలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిఉచితంగా మందులు అందించినారు,అదేవిధంగా మహిళ సంఘాలసభ్యులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి మహిళ సంఘాల వారు తయారు చేసిన జ్యూట్ బ్యాగ్స్, లేడీస్ కావలసిన వస్తువులు, స్ట్రీట్ వెండర్స్ తయారుచేసిన తినుబండరాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను చేయడం జరిగింది, మహిళలు ప్రభుత్వ సహకారంతో వ్యాపారాలలో సైతం రాణిస్తూ మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని ప్రభుత్వం మహిళ సంఘాలకు అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, మెప్మా సి ఓ మంజుల అన్నారు, కావున మహిళలు ఇంటి పనులతోనే కాకుండా ఉద్యోగ, ఉపాధి మార్గాలను ఎంచుకుని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓ మంజుల, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, ఆర్ పి లు, రాణి, మల్లేశ్వరి, అరుణ, నాగమణి, అది లక్ష్మి, మౌలా బి, మెప్మా సం ఘాల సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు నిర్వహించే ఛలో సెక్రటేరియట్ ముట్టడి

# కార్యక్రమానికి వేలాది విద్యార్థులు తరలిరావాలి



**కుత్బుల్లాపూర్ - జూలై 22(నవభూమి ప్రతినిధి)** విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లాఅధ్యక్షుడు ఏంచంద్రకాంత్ విద్యానాంగంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు జరగబోయే సెక్రటేరియటేట ముట్టడిని జయప్రదం చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు.ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేయడానికి పూనుకుంటుందనీ అన్నారు .ప్రజా పాలనాఅని మాటల్లోచెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైనఅక్రమకేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు.

డిమాండ్స్ . ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.. ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను బట్టి చేయాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలి. . పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలి. నిధులు ఇవ్వాలి. . పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి.. అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి. గురుకులాలకు సొంత భవనాలు కేటాయించాలి.

ఎయిటేడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి. . ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపల్ లెక్చరర్స్ ,పోస్టులను భర్తీ చేయాలి.

. నేఫ్ 2020 తెలంగాణలో అమలు కాకుండా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలి. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి స్థాయిలో విద్యా రంగానికి నిధులను కేటాయించాలి.

## బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో

# నకిలీ కాల్ సెంటర్‌పై సైబర్ క్రైం ఎస్ఓటీ పోలీసుల దాడి

- 9 నిందితుల అరెస్టు
- నకిలీ కాల్ సెంటర్ నుంచి మొబైల్,ల్యాప్ టాప్‌లు,విఓఐపి పరికరాలను ఇతర పరికరాల స్వాధీనం
- పరారీలో ఉన్న నిందితుడు కోసం పోలీసుల గాలింపు




**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** భారత్ అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని నకిలీ కాల్ సెంటర్ ద్వారా జరుగుతున్న భారీ మోసం నీ సైబర్ క్రైం, ఎస్ ఓ టీ పోలీసులు బట్టబయలు చేశారు. బాచుపల్లిలోని అద్దెకు తీసుకున్న విల్లాలో ఈ నకిలీ కాల్ సెంటర్‌ను నడుపుతున్న తొమ్మిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారంతా పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందినవారని పోలీసులు తెలిపారు. ఈ మోసం వ్యవహారంలో, నిందితులు ప్రముఖ డిజిటల్ పేమెంట్ సంస్థల పేర్లను ఉపయోగించి బాధితులకు ఈమెయిల్స్ పంపించారు. ఈమెయిల్స్ ద్వారా, వారి ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని భయపెట్టి, కాల్ చేయాల్సిన నంబర్‌ను ఇచ్చేవారు. బాధితులు ఆ నంబర్లకు ఫోన్ చేస్తే, విఓఐ పి ప్‌లు ద్వారా నకిలీ సపోర్ట్ టీమ్‌గా నటిస్తూ, వారు ఎన్ పి డేస్క్ టివి రిమోట్ యాక్సెస్ టూల్స్‌ను ఇన్‌స్టాల్ చేయించి వారి కంప్యూటర్లను నడిపేవారు. ఈ విధంగా, వారు బాధితుల బ్యాంక్ వివరాలు, బ్యాంకు లావాదేవీ , ఇతర గోప్యమైన సమాచారం సేకరించి డబ్బు గుంజేవారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు వంటి అసహాయ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, డ్రగ్ ట్రాఫికింగ్, అశ్లీల ఫోటోలు లీక్ వంటి బెదిరింపులతోడబ్బులుదండించేవారు. ఈ నకిలీ కాల్ సెంటర్ నుంచి 22 మొబైల్ ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు, విఓఐపి సెటప్ తదితర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. మునుపటి స్థలమైన ఎస్వీ ఎస్ అపర్ణా నుంచి స్థానికుల అనుమానంతో తప్పించుకొని, ప్రస్తుతం వారు కొత్త విల్లాలో ఈ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. ఇప్పటికీ కొంతమంది నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు., బాధితుల సంఖ్యను గుర్తించే పనులు, మిగిలిన డిజిటల్ ఆధారాలను సేకరించే చర్యలు కొనసాగుతున్నాయి న్నారు.



# ఎల్ఆర్ఎస్‌పై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం- పెండింగ్ దరఖాస్తులు



**మేడ్చల్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న స్థలాల యాజమానులకు అధికారులు, సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారు. మూడు స్థాయిలలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో అధికారులు వివిధ కొర్రీలు పెట్టిప్లాట్లయాజమానుల నుండి అందినకాడికి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎల్2, ఎల్3 పూర్తి అయితే గాని ఫీజులు చెల్లించే అవకాశం ఉండదు. కానీ ఎల్1 దశలో రెవెన్యూ,ఇరిగేషన్‌తో పాటు ,హెచ్ఎండీఏ అధికారులు సంబంధిత దరఖాస్తులను పరిశీలించాల్సీ ఉంటుంది. ఫీజు పూర్తిగా చెల్లించి ఎల్ 2, ఎల్ 3 పూర్తయిన దరఖాస్తులను సైతం పెండింగ్‌లో పెడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ ను కలిస్తే పని పూర్తవుతుంది డబ్బులు ఆశిస్తున్నాను. అక్రమ లేఔట్ లో కొనుగోలు చేసిన ప్లాట్లు క్రమబద్దీకరణ చేసుకోవాలనుకుంటున్న ప్లాట్ల యాజమానులకు అవినీతికి అలవాటు పడిన అధికారులు రేపు మాపు అంటూ సర్చించింగ్ చుట్టు తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జిల్లా కలెక్టరు స్పందించి ఎల్ 2, ఎల్ 3 పూర్తయిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని బిజెపి ఘట్కకేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# యువజన సంఘం నూతన భవనానికి 5లక్షల విరాళం ఇచ్చిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మాల్లా రెడ్డి



**మేడ్చల్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** బోయిన్‌పల్లిలోని మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి నివాసంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం నాయకులు కలవడం జరిగింది. ఘట్కేసర్ మున్సిపాలిటీలో లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం నూతన భవన నిర్మాణా శంకుస్థాపన సందర్భంగా విచ్చేసి భవననిర్మాణానికి తన వంతు సహాయంగా రూపాయలు 5 లక్షలు మల్లారెడ్డి ప్రకటించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు భవన నిర్మాణానికి తన సొంత నిధులు 5 లక్షల రూపాయలు సంఘ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం అధ్యక్షులు చేకూరి బ్రహ్మం మాట్లాడుతూ మల్లారెడ్డి తన దాన గుణాన్ని మరొకసారి చాటుకున్నారు. తన నియోజవర్గంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి యువజన సంఘాలు కుల సంఘాలు దేవాలయాలకు తన సొంత డబ్బులు వెచ్చించి నిర్మాణాలను చేయించడం రాష్ట్రంలోనే మేడ్చల్ నియోజకవర్గంనీ ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దడం దేహంగా ముందుకు సాగుతున్నారు అని. ఇటువంటి ప్రజా ప్రతినిధి మనకు దొరకడం మనం చాలా అదృష్టవంతులమని అదేవిధంగా తనకున్న విద్యాసంస్థలు వైద్యం పరంగా ప్రతి ఒక్క బీద కుటుంబాలకు సేవలు అందించడం చాలా అభినందనీయమని వారు అన్నారు. మన సంఘానికి అడగకముందే తాను సహాయం అందించడం మా సంఘం తరఫున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి. మాజీ ఎంపీటీసీ లు మేకల నర్సింగ్ రావు దీకొండ రఘు. సంఘం సభ్యులు కొన్నె శంకర్ గౌడ్ . భోగ అర్జున్ . కృష్ణారెడ్డి .అంజయ్య . బచ్చు నగేష్ కుమార్ గుప్తా .అల్లు కమలాకర్ పాల్గొన్నారు

# అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దాశరథి చిరస్మరణీయుడు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 22:** శత జయంతి సందర్భంగా తెలంగాణకు, సాహిత్య రంగానికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిరంకుశ పాలన మీదికి ఎక్కు పెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అన్నారు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకుని తెలంగాణ కోసం ఉద్యమించిన దాశరథి చిరస్మరణీయుడని కొనియాడారు. ప్రజల్లో చైతన్యం నింపిన ధిశాలి. తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి. అనునిత్యం సమ సమాజం కోసం తపించిన గొప్ప వ్యక్తి దాశరథి అన్నారు. కథలు, నాటికలు, సినిమా పాటల రచనల ద్వారా తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలోనూ విశేషంగా కృషి చేశారన్నారు. తెలుగు సినిమా సాహిత్యంలోను విశిష్ఠ స్థానం సంపాదించారన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో దశారథి రచించిన పద్యాలు, పాటలు ఇప్పటికీ ప్రజలందరికీ ఉత్తేజాన్ని, స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. దశారథి స్ఫూర్తితోనే



తెలంగాణ తొలి, మలి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కవులు, కళాకారులు, సాహితీవేత్తలను ప్రజా ప్రభుత్వం ఘనంగా సన్మానించి, చేయూత అందించడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా ప్రకటించే దాశరథి కృష్ణమాచార్య అవార్డు - 2025ను కవి, వ్యాసకర్త అన్నవరం దేవేందర్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది

# రావి నారాయణ రెడ్డి నగర్ గాలిపోచమ్మ

## బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ జూలై 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ గాలిపోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అర్చకుల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు.గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కారించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి,నర్సింహా, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య,లక్ష్మయ్య,పద్మా, అంజమ్మ, యం.లక్ష్మి గార్లతో పాటు గాలిపోచమ్మబస్తీవాసులు,పాల్గొన్నారు.

# మహిళా శిశు ఆరోగ్య సంరక్షణకుగాను"కేసీఆర్ కిట్స్"పంపిణీ







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 22:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తెలంగాణ భవన్ లో మహిళా శిశు ఆరోగ్య సంరక్షణకు గాను"కేసీఆర్ కిట్స్"పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు, మాతాశిశుల ఆరోగ్య సంరక్షణకు గాను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు "కేసీఆర్ కిట్స్"పథకాన్ని ప్రవేశపెట్టి వారికి అవసరమైన వస్తువులతో పాటు 13వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం కూడా అందించిన విషయం తెలిసిందే.ఈ మంచి కార్యక్రమాన్ని కేసీఆర్ పై ఉన్న కోపంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలిపివేసింది.కాగా,ఈనెల 24వతేదీన కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "గిఫ్ట్ ఏ స్మైల్" సుమారు 5వేల మంది మహిళలకు "కేసీఆర్ కిట్స్"అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీఆర్ఏస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య,సబితా ఇంద్రారెడ్డి,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద,ముఠా గోపాల్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,మాజీ ఎంపీలు రావుల చంద్రశేఖరరెడ్డి,బాల్క సుమన్ తదితర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి బీఆర్ఏస్ నాయకులు డాక్టర్ ఆర్.ఏస్.ప్రవీణ్ కుమార్,వీ.దేవీప్రసాద్ రావు,అయాచితం శ్రీధర్,ప్రేమ్ కుమార్ ధూత్, నరేందర్, గజ్జెల నగేష్,కోతి కిశోర్ గౌడ్,మన్నె గోవర్ధన్ రెడ్డి,మన్నె కవిత,సుమిత్రా ఆనంద్,ఆర్.వీ.మహేందర్ తదితరులు హాజరయ్యారు.

# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**మేడ్చల్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ -నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్, 132 జీడిమెట్ల డివిజన్ వినాయక నగర్ పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ఫలహారం బండిఊరేగింపులో పాల్గొనిఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంగరంగా వైభవంగా జరిగిన అమ్మవారి ఊరేగింపు, పోతరాజుల నృత్యాలు విక్షించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఆషాడ మాస బోనాల పండుగ మరుసటి రోజు నుండి ఫలహారం బండి పై అమ్మవారిని ఊరేగిస్తూప్రజలందరికీదీపారాధనలతో భక్తిని చాటు కుంటారన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాస బోనాల సందర్భంగా ఫలహారం బండి ఊరేగించడం అనవయతీగా వస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్, 132 జీడిమెట్ల డివిజన్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాలనీవాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## తాగిన మైకంలో వాహనాలకు నిప్పంటిన వ్యక్తి పై 2 కేసులు నమోదు





**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** సోమవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు మార్కండేయ నగర్ ఏరియాలో అంజన్ గౌడ్ ,వయస్సు( 45) వ్యక్తి మద్యం మత్తులో ఆ ఏరియాలో ఉన్నటువంటి దాదాపు 6 వెహికల్ లకు డ్యామేజ్ చేయడం జరిగింది 4 ద్విచక్ర వాహనాలు, 2 కార్లు ఒక ఆటో . వాటిలో కొన్నింటికి నిప్పు పెట్టడం మరికొన్నింటికీ రాళ్లతో అద్దాలు జరిగింది ఈ విషయంపై బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేయడం జరిగింది.

# మహాలక్ష్మి పథకంతో మహిళా సాధికారత

- మరో మైలురాయి దాటిన తెలంగాణ ఆర్టీసీ
- ఇప్పటి వరకు ఆర్టీసీ లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- మహిళలు ఉచిత ప్రయాణ విలువ రూ.6700 కోట్లను తెలంగాణ ఆర్టీసీకి ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 22:** 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పురస్కరించుకొని రేపు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపో లు ,341 బస్ స్టేషన్ లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేసిన మొట్టమొదటి మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుంది. ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 6700 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.తెలంగాణ ఆర్టీసీకి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుంది.

ఆర్టీసీ లో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహా లక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు ,కండక్టర్ లు , శ్రామిక్ లు ,ఇతర సిబ్బంది అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత ,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా ద్వారా మహిళా సాధికారత



దిశగా అడుగులు పడుతున్నాయని దూరపు ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయం అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రతి మహిళా నెలకు 4-5 వేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటున్నారు.

ఆర్టీసీ లో 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపో లు ,341 బస్ స్టేషన్ రేపు జరిగే కార్యక్రమాలు బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలి.

అన్ని డిపోలలో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించబడతాయి. ఈ సంబరాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు/మంత్రులు/ఎమ్మెల్యేలు/ మేయర్లు/వీఐపీలను సమావేశానికి ఆహ్వానించాలి. మహిళా ప్రయాణీకుల/ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల/కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలి. డిపోలు ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా మరియు బహుమతితో సత్కరించనున్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల కళాశాల విద్యార్థులకు వ్యాస రచన / రంగోలి / చిత్రలేఖనం నిర్వహించాలి.పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలి.ఈ పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు %ు% 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్‌లు/భద్రతా సిబ్బందిని సత్కరించాలి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 22:** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న మోసపూరిత విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. బోనాల ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి,సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్,బీసీ నాయకులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ నుంచి ఇప్పటివరకు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యల గురించి కేటీఆర్ బీసీ ప్రముఖులతో చర్చించారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్,మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యేలు కాలేరు



వెంకటేష్,చింతా ప్రభాకర్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు పుట్టా మధుకర్, బూడిద భిక్షమయ్య గౌడ్,నోముల భగత్,నాయకులు ఆంజనేయ గౌడ్,క్యామా మల్లేష్,కోతి కిశోర్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు

## ప్రస్తుత టెండర్లను రద్దు చేసి, ఓపెన్ టెండర్ల విధానం ద్వారా ప్రకటించాలి

**కుత్బుల్లాపూర్ - జూలై 22:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ కమ్యూనిటీ హాల్ వివిధ క్రీడా ప్రాంగణాల ప్రస్తుత టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలని బిజెపి డిమాండ్ చేశారు .భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ ఆధ్వర్యంలో నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ను కలిసి ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ కమ్యూనిటీ హాల్ మరియు వివిధ క్రీడా ప్రాంగణాల అయినా టెన్నిస్ కోర్ట టెండర్ల ఇష్ట రీతిగా రద్దు చేస్తూ రాజకీయ నాయకుల ప్రోత్బలంతోను లేదా మరి ఇతర కారణాల వలన కొంతమందికి మాత్రమే అటెండర్లో పాల్గొనే అవకాశం లభించడం వారికి మాత్రమే ఆ టెండర్లు దక్కడం జరుగుతుంది అని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ పనుల గురించి పిలిచే టెండర్లు కొంతమందికి మాత్రమే సంబంధిత టెండర్ల విషయం తెలుస్తుందని ఇంకా కొంతమంది అయితే దొడ్డి దారిన పనులను కేటాయిస్తున్నారని బాహాటంగానే ప్రజలు చర్చించుకుంటున్నారని అలాంటి ఆరోపణలు నిజం కాదు అని తెలియాలి అంటే ప్రస్తుతం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న వివిధ టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కమ్యూనిటీ హాల్లో క్రీడా ప్రాంగణాల టెండర్ల తో పాటుగా కార్పొరేషన్ పరిధిలో జరిపే వివిధ పనులను ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మొన్న కురిసిన కొద్దిపాటి



వర్షానికి రోడ్ల పైన నీరు నిలవడం ద్వారా ప్రజలు ఇబ్బందులు పడ్డారని, పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ మ్యానుఫూల్స్ , నాలా క్లీనింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని నిజాంపేటలోని వివిధ కాలనీలలో కుక్కలు, దోమల సమస్య విపరీతంగా ఉందని నిజాంపేటలోని మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపాలని కమిషనర్ కి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, నిజాంపేట సెక్రెటరీ కౌశిక్ నాయుడు, ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్, సీనియర్ నాయకులు విజయ్ వేణు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మైనంపల్లి మాటతీస్తే తాట తీస్తా

- ఎమ్మెల్సీ శంభిపూర్,రాజ్ ఎమ్మెల్యే వివేక్ ఖబ్దార్
- మైనంపల్లి మాటతీస్తే :తాట తీస్తాం
- మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి
- తెలంగాణ ఉద్యమంలో జెండా మోసిన భౌరంపేట్‌కు బెంబడి బుచ్చిరెడ్డిని మోసం చేసి, తన తమ్ముడి కౌన్సిలర్ పదవి మరుదలకు ఎంపిపి పదవి ఇప్పించుకున్నాడు
- ఉద్యమకారులను, పార్టీ నాయకులను పట్టించుకున్న దాఖలాలు లేవు
- గండి మైసమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నా కాంగ్రెస్ నాయకులు

**కుత్బుల్లాపూర్– జూలై 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇద్దరు ఉన్న అభివృద్ధి చేయడంలో నిరక్ష్యం చేస్తున్నారనీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, మైనంపల్లి హనుమంతరావు పై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజ్ విలేఖరుల సమావేశంలో అనుచిత వ్యాఖ్యలకు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మలో కార్యాలయంలో. మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి పై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజ్ తమ పదవులు తప్ప అభివృద్ధి మాత్రం లేదు., కొంపల్లి నుండి బహదూర్ పల్లి వరకు, గండి మైసమ్మ నుండి మియాపూర్ వరకు రోడ్డు పనులు ఎక్కడికక్కడే ఉన్నాయన్నారు, మైనంపల్లి హనుమంతరావు తో అన్ని విధాలా లాభం పొందిన వీళ్ళు ఇరువురు ఈరోజు ఆయనపై దూషించడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు 14 సంవత్సరాలు ఉద్యమం చేశానని గొప్పలు చెప్పుకోవటం తప్పు ఉద్యమకారులకు, పార్టీ కార్యకర్తలకు చేసింది ఏమీ లేదన్నారు. తనకంటే ముందు పార్టీ జెండా పట్టుకుని ఉద్యమం చేసిన బుచ్చిరెడ్డి కుటుంబాన్ని మరిచి తన ఇంట్లో తన తమ్ముడికి కౌన్సిలర్ పదవి, మరదలుకు చైర్మన్ పదవి ఇ ప్పించుకున్నాడని అన్నారు. శంబీ పూర్ రాజు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఒక్కడే ఇన్ని పదవులు అనుభవించాడన్నారు. ఏఒక్కరికి పదవులు ఇప్పించకుండా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు తమ పదవులను రెన్యువల్ చేసుకున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో లేని పథకాలను కూడా అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తున్నారని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 వేల కోట్ల రుణమాఫీ చేపడితే, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకే సంవత్సరంలో 22వేల కోట్లు రుణమాఫీ చేపట్టి ప్రజలపై ఉన్న ప్రేమను చాటుకురన్నారు. మైనంపల్లి హనుమంత రావుపై మరోసారి మాట్లాడితే తెల్చుకుంటామన్నారు . కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని తగిన గుణపాఠం చెబుతారని ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పైన, మైనంపల్లి పైన చేసినా వ్యాఖ్యలకు ఆయన తీవ్రంగా ఖండించారు, తమ నాయకుల జోలికి వస్తే ప్రజల్లో తిరుగనిచ్చేది లేదని హెచ్చరించారు . ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ప్రభాకర్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, పోచంపల్లి మాజీ సర్పంచ్ తలారి యాదగిరి, కోటేశ్వరరావు, తులసి రెడ్డి, శంభిపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన
# పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు





**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జుల్కె 22 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి కొండా సురేఖ, శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోదైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్, శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ శిఖరం

- కామ్రేడ్ వి.ఎన్ అచ్చుతనాంద్ మృతికి నివాళులు అర్పించిన బాచ్ పల్లి సిపిఎం నాయకులు

**కుత్బుల్లాపూర్ – జూలై 22:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్నందుకమ్యూనిస్టు యోధుడుకామ్రేడ్విఎస్అచ్యుతానందన్ మృతికి సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మేడ్చల్ జిల్లా నాయకులు, బాచుపల్లి మండల సిపిఎం కార్యదర్శి కామ్రేడ్ బి వెంకటరామయ్య మాట్లాడుతూ కామ్రేడ్ అచ్యుతానందన్ కేరళలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. కామ్రేడ్ వి ఎస్ 17 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరారని సుమారు ఎనిమిదిన్నర దశాబ్దాల పాటు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి పార్టీలో కీలకమైన అనేక బాధ్యతలను నిర్వర్తించారన్నారు. సిపిఎం పార్టీ అగ్రస్థాయి నాయకులుగా, పోలిట్ బ్యూరో సభ్యులుగా సమర్థతకు మారుపేరుగా కార్య దక్షుడిగా నిల్చారన్నారు. కుట్టనాడ్ భూస్వాముల చేతుల్లో భయంకరమైన దోపిడికి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య ఉంటూ వారితో కలిసి పనిచేసే బాధ్యతలను ఆయనకు పార్టీ నాయకులు కృష్ణ పిళ్ళై అప్పగించారు అన్నారు. ట్రావెన్కోర్ దివాన్ కు వ్యతిరేకంగా పున్నాప్ర వాయిలర్ తిరుగుబాటు సమయంలో వి ఎస్ అజ్ఞాతవాసంలోకి వెళ్లాల్సి వచ్చింది అన్నారు. తరువాత వీఎస్ అరెస్టు అయిన తర్వాత కస్టడీలో ఆయన తీవ్ర వేధింపులను ఎదుర్కొన్నారు అన్నారు. 1980 నుంచి 1991 వరకు సిపిఎం కేరళ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పని చేశారు అన్నారు. కేరళ అసెంబ్లీకి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అన్నారు. రెండు పర్యాయాలు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారు అన్నారు. 2006 నుండి 2011 వరకూ కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టపరమైన పాలనాపరమైన చర్యలు చేపట్టారు అన్నారు. ఆయన మృతి పార్టీకి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుఅనివారి యొక్క ఆదర్శవంతమైన కమ్యూనిస్టుజీవితాన్నిస్ఫూర్తిగాతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంతోష్ మండల నాయకులు ఎం. చంద్రశేఖర్ ,బాల వెంకటేశ్వరరావు మరియు నాయకులు అక్బర్ మల్లేష్ రవి తదితరులు పాల్గొని కామ్రేడ్ వి ఎస్ కు నివాళులర్పించారు.



# పటాన్‌చెరులో ఘనంగా బోనాల జాతర సంబరాలు





**ఖైరతాబాద్ జూలై 22 (నవభూమి ప్రతినిధి)–** పటాన్‌చెరు ముదిరాజ్ బస్తీ లో శ్రీ పోచమ్మ, దేవాలయాల్లో బోనాల జాతర పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్తలు. ఆషాఢ మాసం పూర్తి కావస్తుండటంతో పటాన్‌చెరులో బోనాల సంబురాలు అంబరాన్ని అంటాయి. ఉదయం నుండే ఆలయం భక్తజనంతో కిటకిటలాడాయి, రాజకీయ పెద్దలు, ప్రముఖులు అమ్మవారికి ప్రత్యేక బోనం సమర్పించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బోనాల జాతర సందర్భంగా ఆలయ పరిసరాల ప్రాంతంలో దారి పొడవున విద్యుత్తు కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పటాన్ చేరు పట్నం వాసులు అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను సమర్పించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువుకు చెందిన యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనాన్ని సమర్పించి తమ తమ మొక్కులు చెల్లించారు..ఆషాడ మాసంలో జరిగే బోనాల జాతరలు, సంబరాలు తెలంగాణలో అద్దం పట్టే మన సంస్కృతి పూర్వీకుల నుండే సంస్కృతీ సంప్రదాయ ప్రతీకగా జరుపుకునే బోనాల జాతర..... సనాతన ధర్మం అన్నిమతాలకు మూలం– పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు అన్నారు.

# త్యాగానికి తెలుపు శాంతికిఆకుపచ్చ

**కుత్బుల్లాపూర్ – జూలై 22:(నవభూమి ప్రతినిధి)** జాతీయ పతాక దినోత్సవంను సూరారం డివిజన్, రాజీవ్ గాంధీ నగర్ లోని గీతాంజలి హై స్కూల్ లో జరిపారు. ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్మదు బాబుచికిలే మాట్లాడుతూమనతెలుగువాడైన పింగళి వెంకయ్య సృష్టించిన పతాకాన్ని రాజ్యాంగ సభ జులై 221947న అమోదించింది. కాషాయం త్యాగానికి, తెలుపు శాంతికి, ఆకుపచ్చ అభివృద్ధికి గుర్తు అన్నారు. అశోక చక్రం ధర్మం, న్యాయం, చలానాశీలతకు నిదర్శనం. 24 రేఖలు కళాచక్రానికి సూచన అని తెలిపారు. పాఠశాల కరెస్పాండంట్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠాలే కాకుండ సామాజిక అంశాలపై కూడ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నటరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు





# గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



**కుత్బుల్లాపూర్ – జూలై 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, గాజుల రామారం డివిజన్, మెట్కాని గూడా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆత్మహత్యసమచారం సూరారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని , మృతదేహాన్ని గాందీ హాస్పిటల్ కు తరలించారు.

# 26 నుంచి జీడిమెట్ల నుంచి పుణ్యక్షేత్రాలు బస్సులు: డిపో మేనేజర్ ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్ – జూలై 22:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డిపో నుంచి మెట్రోడిలక్స్ టివి సౌకర్యంతో ఈ 26–నుంచి శనివారం, దుండిగల్ నుండి ప్రత్యేకంగా,పుణ్య క్షేత్రలైనా జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర గుడి, పురాతన శివాలయం,రాఘవేంద్ర స్వామి గుడి మంత్రాలయం మొదలగు పుణ్యక్షేతలకు ఉదయం గం 5.00 లకు బయలుదేరును. ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించగలరని కోరడమైనది.ఇతర విషయాలకు సంప్రదించవలసిన. నంబర్లు 9959226150,9959615886గూగుల్ పే,ఫోన్ పే, ఫేటియం సదుపాయం కలదు. ఆంజనేయులు డిపో మేనేజర్జీడిమెట్ల,9959989931

# తెలంగాణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం:ఎమ్మెల్యే

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై22–** మంగళవారం షాద్‌నగర్‌లోని రెడ్ రోస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఈ నియోజకవర్గంలో ఐదు పెట్రోల్ పంపుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించడం మహిళలకు పెద్ద మైలురాయి లాంటిదని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు అందించబోతున్నామని, మొదటి సంవత్సరంలోనే రూ.20 వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. అదే విధంగా ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నామని, తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్లకు పైగా మహిళా సంఘాలకు ఇచ్చామని అన్నారు. స్థానిక శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, 15 రకాల వ్యాపారాలను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా మహిళలను వ్యవస్థాపకులుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, ఆ బస్సులకు మహిళలను యజమానులుగా చేయడం ద్వారా మహిళా సంఘాల కోసం ఇప్పటికే 150 బస్సులను కొనుగోలు చేసిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో బ్యాంకు లింకేజీల ద్వారా మహిళా సంఘాలకు రూ.1,000 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించనున్నామని చెప్పారు. ప్రతి గ్రూపుకు రూ.20 లక్షలు లభించే అవకాశం ఉందని, గ్రూపు సభ్యులు సమిష్టిగా మంచి యూనిట్లను ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పురోగతికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మండలానికి ఒక గిడ్డంగిని నిర్మించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన నది అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, డీఆర్‌డీఓ పీడీ శ్రీలత, అన్ని పొదుపు సంఘాల సభ్యులు. స్థానిక నాయకులు

# భట్టి విక్రమార్క కృషితో మండలానికి మహార్దశ

**ఎర్రుపాలెం, నవభూమి, జూలై 22 :** డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో ఎర్రుపాలెం మండలానికి మహర్దశ వచ్చిందని బనిగండ్లపాడు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి రామిరెడ్డి అన్నారు.ఎర్రుపాలెం మండలానికి కోట్ల రూపాయలు నిధులుమంజూరుచేసిఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలి పారు

# నిరీక్షణకు తెర

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై22–** రేషన్‌కార్డుల పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు మండలాల వారీగా కార్యక్రమాలను నిర్వహించి కార్డుల పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఈ పంపిణీ కార్యక్రమానికి హాజరుకానున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో కూడా కొత్త రేషన్ కార్డుల కోసం, పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు సూచించింది. ఈ మేరకు వచ్చిన దరఖాస్తులన్నింటిని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి అర్హులైన వారందరికి రేషన్‌కార్డులను మంజూరు చేశారు. పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులను నమోదు చేశారు. ఈ కార్డులను ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో లబ్ధిదారులకు అందించనున్నారు. ఆన్‌లైన్‌లో ముద్రించిన కార్డులను ప్రస్తుతం అందరికి అందజేసి ఆ తర్వాత డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**✓ 47 వేల కార్డుల్లో కొత్త సభ్యుల నమోదు**

కొత్తగా జిల్లాలో ఈ నెల 21 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తుల మేరకు 34 వేల పైచిలుకు మందికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. మరో 47 వేల కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేసి ఇవ్వనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

**✓ ఏళ్లుగా ఎదురుచూపులు**

కొత్త రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడక ముందే రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. వేలాదిమంది పలు విడతలుగా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకుని ఎదురుచూస్తూ వచ్చారు. ఉద్యమకాలంలో ఉన్న ప్రభుత్వం ఆనాటి రాజకీయ పరిస్థితుల్లో రేషన్ కార్డుల జారీ అంశాన్ని పరిశీలించే అవకాశం లేకుండా పోయింది. ఆ తర్వాత రాష్ట్రం ఏర్పడి బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చింది. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి పదేళ్లు ప్రభుత్వాన్ని నిర్వహించింది. అయినా ప్రజల కొత్త రేషన్ కార్డుల ఆశలు తీరకుండా పోయాయి. రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగి అధికారంలోకి వచ్చిన ఆ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీని పక్కనపెడుతూ వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి కొత్త రేషన్ కార్డుల జారీ కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. రెండు దశలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కానీ రేషన్‌కార్డుల జారీ మాత్రం పెండింగ్‌లోనే ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులతోపాటు ఆన్‌లైన్ దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుని క్షేత్రస్థాయి పరిశీలనచేసి అర్హులైనవారికి రేషన్‌కార్డుల జారీ చేయాలని నిర్ణయించారు.

**✓ మండలాల వారీగా కార్యక్రమాలు**

కొత్త రేషన్‌కార్డుల జారీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 14న లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఆ క్రమంలోనే ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు మండలాల వారీగా కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన వారందరికి రేషన్‌కార్డుల పంపిణీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఎమ్మెల్యేలు, మంత్రులు, కలెక్టర్ ఆధ్వర్యంలో రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ జరగనున్నది. ఈ సంవత్సరం జనవరి 1 నాటి లెక్కల ప్రకారం జిల్లాలో 2,76,895 రేషన్‌కార్డులు ఉండగా అందులో 8,04,498 మంది సభ్యులుగా నమోదై ఉన్నారు. ప్రజాపాలన, ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ అనంతరం కొత్తగా జారీ చేసిన కార్డులను కలుపుకుని ఈ నెల 21 వరకు జిల్లాలో రేషన్‌కార్డుల సంఖ్య 3,11,334కు చేరింది. పాత కార్డుల్లో కొత్త సభ్యులను కూడా చేర్చారు. దీంతో ప్రస్తుతం ఆయా కార్డుల్లో ఉన్నవారి సంఖ్య 9,29,525 మందికి చేరింది. ఇంకా కార్డులు మంజూరు కావాల్సి ఉన్నది. రేషన్‌కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి కొత్తగా వచ్చినవారు, ఇప్పటికీ దరఖాస్తులు చేసుకోనివారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేందుకు వీలుందని ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రకటించారు. ప్రస్తుతం జిల్లాలో ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా 34,439 కొత్త కార్డులు పంపిణీ కానున్నాయి. సుమారు 47,120 మంది కొత్తగా రేషన్‌కార్డుల్లో సభ్యులుగా చేరారు. వీరందరికి సెప్టెంబరు నుంచి సరుకులు మంజూరు కానున్నాయి.

# ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

**అశ్వారావుపేట టౌన్ జూలై 22 నవభూమి:** తెలంగాణా కవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పుల్లయ్య, దుర్గయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత అధ్యక్షతన జరిగిన జయంతోత్సవసభలో ఆమె మాట్లాడుతూ జన్మజన్మల బూజు నిజాం అంటూ నాటి నిజాం పాలన పై ఎక్కుపెట్టిన అస్త్రంలా విమర్శలు గుప్పిస్తూనే నాతెలంగాణా కోటిరతనాల వీణ అంటూ తెలంగాణా కలను సాకారం చేయాలని కోరుతూ నిద్రాణమై ఉన్న తెలంగాణా సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప కవి అని అన్నారు.